## రూ.75లక్షలతో అభివృద్ధి పనులకు ఆమోదం



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, సెప్టెంబర్ 24: పరిగి మున్సిపల్‌లోని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.75లక్షలతో మున్సిపల్ పాలకవర్గం ఆమోదం తెలిపింది. చైర్మన్ ముకుంద అశోక్ అధ్యక్షతన మంగళవారం పరిగి మున్సిపల్ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులతో పట్టణంలో వివిధ పనులు చేపట్టేందుకు ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్‌లోని అన్ని వార్డుల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామన్నారు. ప్రతి వార్డులోనూ ప్రాధాన్యతా క్రమంలో నిధులు వెచ్చించి పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణాన్ని అభివృద్ధి చేయడంతోపాటు స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు అర్చన, వాసియా తబసుమ్, వేముల కిరణ్, వారాల రవీంద్ర, బొంబాయి నాగేశ్వర్, మునీర్, ఎదిరె కృష్ణ, జర్పుల శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీధికుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ప్రారంభం



పరిగి, సెప్టెంబర్ 24: పరిగిలో ఏర్పాటుచేసిన ఏబీసీ సెంటర్‌ను మంగళవారం జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సదానందం ప్రారంభించారు. అనంతరం కేంద్రంలో వీధికుక్కలకు వైద్యులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని వీధి కుక్కలన్నింటికీ కు.ని. ఆపరేషన్‌లు నిర్వహిస్తామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం తెలిపారు. ఇందుకుగాను ప్రతిరోజూ ఇద్దరు చొప్పున పశువైద్యులు, సహాయకులు ఏబీసీ కేంద్రంలో విధులు నిర్వహిస్తారన్నారు. అలాగే వాటికి రేబిస్ వ్యాక్సిన్ సైతం ఇవ్వనున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జోనల్ లెవల్ పోటీల్లో కొడంగల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్, సెప్టెంబర్ 24: ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జోనల్ లెవల్ 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖోతో పాటు అథ్లెటిక్ పోటీలు అట్టహాసంగా జరిగినట్లు ఎంఈవో రాంరెడ్డి తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మంగళవారం సర్టిఫికెట్‌ల అందజేత కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ పోటీల్లోని బాలుర విభాగం జునియర్ లెవల్‌లో ఎంజేపీ కొడంగల్ ప్రథమ, జిల్లా పరిషత్ బాలుర కొడంగల్ ద్వితీయ స్థానంలో, బాలికల విభాగంలో కేజీబీవీ, బొంరాస్‌పేట ప్రథమ, జిల్లా పరిషత్ బాలికల కొడంగల్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సీనియర్ విభాగంలో ఎంజేపీ కొడంగల్ ప్రథమ, ఎంఆర్ఎస్, కొడంగల్ ద్వితీయ స్థానం,జూనియర్ విభాగంలో కేజీబీవీ బొంరాస్‌పేట ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ పాఠశాల చెల్లాపూర్ ద్వితీయస్థానం సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కొడంగల్‌లో కబడ్డీ పోటీల్లో సర్టిఫికెట్, మెడల్స్‌ను సాధించిన విద్యార్థులను ఉపాధ్యా యులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్ర మంలో ప్రధానో పాధ్యాయులు చిదిరి మురళీధర్, ఉపాధ్యాయులు గోపీనాథ్, ఆనందర్‌రావు, కేసీ వెంకటేశం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** స్కూల్ జోన్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) జోనల్ పోటీల్లో దుద్యాల మండలంలోని చెట్టు పల్లితండా కేజీబీవీ విద్యార్థినులు సత్తా చాటారు. . వాలీబాల్, కబడ్డీ జట్ల కెప్టెన్లు వైష్ణవి పవార్, నిఖిత, వైశాలి, సోనాలి, సభ్యులను ఎంఈవో రాంరెడ్డి, ఎస్‌వో రాధిక, ఉపాధ్యాయులు అభి నందించారు. వీరికి ఎంఈవో ట్రోఫీలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లాస్థాయి పోటీల్లో కూడా విద్యార్థినులు రాణించాలని ఆకాంక్షించారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు P. Ravi S/o P. Hari ji, age 37 years, Occ: Business, R/o H.No.1-8-77, Indira nagar, Tandur, Vikarabad Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

The Residential Open Plot bearing No.52 & 53, admeasuring 300 Sq.Yrds., out of Sy.No.257/a & 257/E, situated at Paradise Colony, Tandur Village sivar, Tandur Mandal, Vikarabad Dist., which is bounded as under: **East:** Plot No.44 & 45, **West:** 25 Ft. wide road, **North:** Plot No.54, **South:** 25 Ft wide road.

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BUSINESS OFFER**

★ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**VIVEKANANDA COLLEGE**
**B.Ed., / MBA**
Management Seats Available Shadnagar.
9866958815

## మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలి

**తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్**


పెద్దేముల్, సెప్టెంబర్ 24 : విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతోపాటు మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని మారేపల్లి గ్రామ గేటు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక తహసీల్దార్ కె.కిషన్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డిస్తున్న శెనగలను రుచిచూశారు. పదో తరగతి ఇంగ్లిష్ మీడియం విద్యార్థిని కల్పనను ఇంగ్లిష్‌లో మాట్లాడించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ విద్యార్థినులకు ఆరోగ్యపరంగా, చదువుల పరంగా, నివాస సౌకర్యాల పట్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వైద్యం విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.పాఠశాలలో నూతనంగా కళాశాల ఏర్పాటు కావడంతో విద్యార్థులకు వసతి పరంగా గదులన్నీ ఇరుకుగా మారి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పాఠశాల ఎస్‌వో రాజేశ్వరీ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మాణిక్‌రావు, హరీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కసూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వంట గదిని పరిశీలిస్తున్న తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కులకచర్ల, సెప్టెంబర్ 24 : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కులకచర్ల తహసీల్దార్, కులకచర్ల గ్రామ ప్రత్యేక అధికారి మురళీధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో సబ్సిడీ గ్యాస్ పథకం లబ్ధిదారులకు పత్రాలను అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అం దించే సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు సంబంధించిన పత్రాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ కడుమూరి బాల్‌రెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ మోత్కూర్ వెంకటేశ్, రజక సంఘం అధ్యక్షుడు తిర్మలాపూర్ రాములు, భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, బోయిని కృష్ణయ్య, భీమయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



సబ్సిడీ గ్యాస్ పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్ మురళీధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు

## జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయండి



కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి వినతి పత్రం అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్,సెప్టెంబర్ 24: కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని మంగళ వారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన మూడు రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయా లని స్పీకర్ కోరారు. నియోజకవర్గంలోని 7 రోడ్లకు సీఆర్ఐఎఫ్ పరిధిలో నిధులను విడుదల చేయాలని కోరారు.

### ఏ రోడ్లకు ఎంత నిధులు ...

కోకాట వోఆర్ఆర్ జంక్షన్- శంకరపల్లి- మోమిన్ పేట- మర్పల్లి- బుదేరా రోడ్డు (80 కిలో మీటర్లు), తాండూరు-పెద్దేముల్-కోటపల్లి-మోమిన్ పేట-సదాశివపేట రోడ్డు (63.20కిలో మీటర్లు), వికారాబాద్-మోమిన్ పేట రోడ్డు (19.60 కిలో మీటర్లు) వేయాల్సి ఉందన్నారు.

### సీఆర్ఐఎఫ్ పథకం క్రింద నిధులు మంజూరు చేయాలని కోరినవి..

తాండూరు-దారూరు రోడ్డు ( రూ. 45 కోట్లు), కొత్తగడి -బంట్వారం రోడ్డు (రూ. 50 కోట్లు), కేసారం -తొర్మామిడి రోడ్డు (రూ. 60 కోట్లు), వికారాబాద్ -ధారూర్ రైల్వే స్టేషన్ రోడ్డు (రూ.55 కోట్లు), బషీరాబాద్ -మైలావర్ రోడ్డు (రూ. 35 కోట్లు), మారేపల్లి- మదనాంతపూర్ రోడ్డు (రూ. 40 కోట్లు), పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి బంట్వారం (వయా రాంపల్లి) (రూ. 30 కోట్లు) నిధులు విడుదల చేయాలని కోరారు.

కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి, తెలం గాణ లెజిస్లేటివ్ సెక్రటరీ డా వి నరసింహా చార్యులు, స్పీకర్ ఓఎస్‌డీ పి. వెంకటేశం, నాయకుడు మాణిక్‌రెడ్డి ఉన్నారు.

## పంటల నమోదు తప్పని సరి



రైతులతో చర్చిస్తున్న డీఏవో మోహన్‌రెడ్డి

ధారూరు, సెప్టెంబర్24 : రైతులు పండించిన ప్రతి పంటను తప్పని సరి నమోదు చేయించుకోవాలని డీఏవో మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో చర్చిస్తూ, ప్రతి రైతు తాను పండించిన పంటలను నమోదు చేయిం చాలన్నారు. ఇందుకు తమ సిబ్బంది ఏఈవో గ్రామాల్లో తిరిగి నమోదు చేస్తారని చెప్పారు. అదే విధంగా పంట రూణమాఫీ పథకంపై రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సంజు, సంతోష, మంజుల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

### మూడు మండలాలకు
## కొత్తగా ఎంఈవోల నియామకం

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

పరిగి, సెప్టెంబర్ 24: 'విద్యా శాఖలో వింతలెన్నో' శీర్షికన నమస్తే తెలంగాణ దినపత్రికలో ఈనెల 14వ తేదీన ప్రచురితమైన కథనానికి ప్రభుత్వం స్పందిం చింది. జిల్లాలోని పరిగి, పూడూరు, దోమ మూడు మండలాలకు ఇన్‌చార్జీ ఎంఈవోలను నియమించింది. ఇక్కడ పనిచేస్తున్న ఎంఈవో హరిశ్చంద్ర మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాలానగర్ మండలానికి బదిలీ అయ్యారు. ఆయన గతంలో దోమ ఎంఈవోగా పనిచేస్తూ పరిగి, పూడూరు మండలాలకు ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వ ర్తించారు. ఆయనను బదిలీ చేసినా మూడు మండలాలకు ఎంఈవోగా ఆయననే ఇన్‌చార్జిగా కొనసాగించడంపై నమస్తే తెలంగాణ కథనం ప్రచురించింది.

సుమారు 100 కిలో మీటర్ల దూరంలో గల మండలాల్లో ఇన్‌చార్జిగా ఎలా విధుల నిర్వర్తిస్తారని కథనంలో పేర్కొనగా ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు పరిగి మండల ఇన్‌చార్జి ఎంఈవోగా జెడ్పీహెచ్ఎస్ నం.1 పరిగి ప్రధానోపా ధ్యాయులు ఎం.గోపాల్, పూడూరు మండల ఇన్‌చార్జి ఎంఈవోగా జెడ్పీహెచ్ఎస్ పూడూరు ప్రధానోపాధ్యాయులు వి. సాయిరెడ్డి, దోమ మండల ఎంఈవోగా జెడ్పీహెచ్ఎస్ బొంపల్లి ప్రధానోపాధ్యాయులు ఇ.వెంకట్‌లను నియమిస్తూ పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

### గర్భిణి మృతిపై
## వివరాల సేకరణ

వికారాబాద్, సెప్టెంబర్ 24 : వికారాబాద్ మండలం పులిమద్ది గ్రామానికి చెందిన జగదాంబ ఏడు నెలల గర్భవతి. ఆమె ఈ నెల 19న మృతి చెందింది. విషయం తెలు సుకున్న జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వన్‌కుమార్ ఆమె మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ పవిత్ర, వికారాబాద్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జీవరాజ్‌లను విచార ణ అధికారులుగా నియమించారు. కాగా.. వారు మంగళవారం వికారాబాద్ పట్టణం లోని హృదయ హాస్పిటల్‌కు వెళ్లి యాజ మాన్యం నుంచి గర్భవతికి అందించిన చికి త్స, రిఫరల్‌కు సంబంధించిన కారణాలపై వివరాలు సేకరించారు. తాండూరు ప్రభు త్వ ఆసుపత్రి నుంచి , జగదాంబ కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ అనంతరం విచారణ నివేదికను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారికి సమర్పిస్తామని వైద్యులు పవిత్ర, జీవరాజ్ తెలిపారు.

**LOST**

I, CHINNAPAKA MADHU BABU, S/o. C.Mysaiah, R/o. H.No. 11-6-148, Cherukuthota Colony, Near Community Hall, Saroornagar, RR Dist., hereby inform that on 01-02-2024 due to oversight I have Lost My Plot Original Link Documents vide bearing No. 18179/2022. Anybody found, Contact me:
9959562532

**PUBLIC NOTICE**

My clients intend to purchase the agricultural land admeasuring Ac. 1-04 Guntas In Survey No.87/అ/1 of Rainguda Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, under Raipole Gram Panchayat, vide Pattadar pass book and Title Deed No. T05090130019, Khta No. 69 (bounded by North: 15' wide road & land of K. Narsimha, South: land of Ravula Kashaiah, East: land of Achana Ailaiah, West: land of Vendor); from its owner Sri. Kasamoni Narasimha, S/o Anjaiah, Agriculturist, resident of Raipole Village, and entered into an Agreement of Sale and paid advance. If any person(s) have any objections for the sale transaction may address the undersigned within 1 week from today and if no objections are received, my client would proceed with the sale transaction and no objections will be entertained thereafter.

Sd/- **CH. SAMSON BABU, A. VENKATARAMAYYA,**
Advocates, Victoria Chambers, Abids, Hyderabad. Ph: 9391049489

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CHEVELLA AT: CHEVELLA O.S.NO. 238 OF 2020**

**Between:**
Smt. T.Vijetha ...Plaintiff
AND
E.Sudhaker Reddy & (8) others ...Defendants

To
1. Trinox Infrastructure and Developers Pvt. Ltd. Rep. by its Director Chalamacharla Prakasa Rao, S/o. Late Neelambaram, Aged about 70 Yrs., Occ: Business, R/o. H.No. 6-3-902/7/6/A, 2nd Floor, Royal Cottage, Somajiguda, Hyderabad.
2. P.Bheem Bharath, S/o. Late Agamaiah, Aged about 56 Yrs., Occ: Business, R/o. Naradlaguda Village, Shabad Mandal, R.R. District.
3. Ghanta Subba Rao, S/o. G.M.Venkata Ramaiah, Aged about 60, H.No. 8-3-1100/2/3/4/60/1, Srinagar Colony, Hyderabad.
4. G.Pundareekam, S/o. Late G.Rangaiah, Aged about 61 Yrs., Occ: Agriculture, R/o. H.No. 2-2-16/2, Flat No. 102, Vidya Nagar, D.D.Colony, Hyderabad.

That the plaintiff has filed the above mentioned suit against all of you and the defendants No. 1 to 4 and 8 for partition and separate possession in respect of land bearing Sy.No. 540/అ, admeasuring Ac. 6-00 Gts., situated at Antharam Village, Shabad Mandal, Ranga Reddy District.

That the above case is posted on 30-09-2024 for your appearance. Hence, make it convenient to attend the Hon'ble Junior Civil Judge, Chevella on 30-09-2024 at 10-30 A.M., otherwise the matter will be decided as per law.

"BY ORDER OF COURT"
**Sd/- C.RAVI SHANKER GOUD,** Advocate
Main Road, Moinabad, Ranga Reddy District,
**Ph.No. 9848082805.**

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CHEVELLA AT: CHEVELLA E.P.NO. 24 OF 2023 IN O.S.NO. 92 OF 2017**

**Between:**
Mangali Anthaiah & another ...Plaintiffs/Decree holders
AND
D.Shambu Singh ...Defendant/Judgment Debtor

To
D.Shambu Singh, S/o. Late Ramsingh, Aged about 50 Yrs., Occ: Business, R/o. H.No. 1-18, Janwada Village, Shankarpally Mandal, Ranga Reddy District.

That the Plaintiffs/Decree holders have filed the above mentioned Execution Petition against you for relief of "TO DEPUTE THE COURT BAILIFF AND FURTHER HE MAY BE DIRECTED TO REMOVE THE ILLEGAL CONSTRUCTION i.e., CONSTRUCTION MADE BY YOU OVER THE SCHEDULE OF 'B' PROPERTY IN LAND ADMEASURING Ac. 0-04 Gts. in Sy.No. 225/A1 SITUATED AT MIRZAGUDA, H/o. JANWADA (V), SHANKERPALLY (M), RANGA REDDY DISTRICT.

That the above case is posted on 22-10-2024 for your appearance. Hence, make it convenient to attend the Hon'ble Junior Civil Judge Chevella on 22-10-2024 at 10-30 A.M. otherwise the matter will be decided as per law.

"BY ORDER OF COURT"
**Sd/- C.RAVI SHANKER GOUD,** Advocate
Main Road, Moinabad, Ranga Reddy District,
**Ph.No. 9848082805.**

## తల్లీ పిల్లల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



బంట్వారం, సెప్టెంబర్24 : తల్లి, పిల్లల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని సీడీపీవో ప్రవీణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భధారణ నుంచి శిశువు పెరిగి పెద్దగయ్యేవరకు మంచి పోషక విలువలను అందించాలన్నారు. ఇందుకు తమ ప్రాజెక్టు ద్వారా ప్రతి అంగన్‌వాడీ సెంటర్ నుంచి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు మంచి పోషక విలువలతో కూడిన బాలమృతం, గుడ్లు, ఆకు కూరలు లాంటివి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పిల్లవాడు నిర్ణీత వయస్సుకు తగ్గట్టు, బరువు ఎత్తు పెరుగాలన్నారు. అలా కాని పక్షంలో పోషక లోపం ఏర్పడినట్లేనన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో రాములు, ఎంఈవో చంద్రప్ప, సూపర్‌వైజర్ ధనలక్ష్మి, వైద్యాధికారి మానస పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు?



లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందిస్తున్న కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్

కొడంగల్, సెప్టెంబర్ 24: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ప్రజలకు చెప్పాలని మున్సిపల్ కౌన్సిలర్ మధు సూదన్‌రావు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళశారం మున్సిపల్ పరిధిలోని నాల్గవ రేషన్ షాప్ పరిధిలో గల లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ గ్యాస్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో అందించిన ధరఖాస్తులు తప్పుడు తడకగా నమోదు చేయడం వల్ల నేడు చాలా మంది అర్హులైన లబ్ధిదారులు పథకాలకు దూరమయ్యారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు గ్రహించి పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ మంచినీటి సహాయకులకు శిక్షణ



శిక్షణ ఇస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 24 : బొంరాస్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీణ మంచినీటి సహాయకులకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ నాలుగు రోజులపాటు ఇవ్వనున్నారు. వాటర్ క్వాలిటీ, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, పంప్ రిపేర్‌లపై అధికారులు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాఘవేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి సహాయకులు ప్రజలకు నిరంతరంగా నీటిని సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చేయకుండా విధులు నిర్వహించాలని సూచించారు. మంచినీటిలో బ్లీచింగ్ పౌడర్ ఎంత మేరకు ఎలా కలపాలి, పైపులైన్లు లీకేజీ అయితే వాటిని ఎలా అతికించాలి, మోటర్లను ఎలా మరమ్మతు చేయించాలి అనే విషయాలను సిబ్బంది సహాయకులకు వివరించారు. గురువారం వరకు శిక్షణ ఉంటుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మంచినీటి సహాయకులు శిక్షణకు హాజరయ్యారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా క్విజ్ పోటీలు



క్విజ్ పోటీలను నిర్వహిస్తున్న యువజన సంఘాల నాయకులు

కులకచర్ల, సెప్టెంబర్ 24 : చౌడాపూర్ మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. చౌడాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలతో పాటు ట్యాలెంట్ పరీక్షలను నిర్వహించారు. ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ఈ నెల 26న నిర్వహించే చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బహుమతులు అందజేయ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, పంచా యతీ కార్యదర్శి రాజిరెడ్డి, కులకచర్ల పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్, ఉమాపతిరెడ్డి, యువజన సంఘాల నాయ కులు వెంకటేశ్, యాదయ్య, కృష్ణయ్య, యాదయ్య, రాములు, మణి కంఠ, బాల్‌రాజ్, అంజి, రాములు, నర్సింలు, బాల్‌రాజ్‌గౌడ్, పాఠ శాల చైర్మన్ అలవేలుగోపాల్, సలీమ్, నర్సింహా పాల్గొన్నారు.

## యువకుడి అనుమానాస్పద మృతి

యాలాల, సెప్టెంబర్24: యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మండల పరిధిలోని తాండూరు ఇందిరమ్మకాలనీలో మంగళ వారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... భార్య వేరేచోట కాపురం ఉండటంతో అలీ రహమాన్ (38) తాండూరు ఇంది రమ్మకాలనీలో ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇంట్లో గడియ పెట్టుకొని పడుకున్న చోటనే మృతి చెందినట్లు , ఈ ఘటన జరిగి మూడు రోజులు కావచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



దోమ, సెప్టెంబర్ 24 : మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఈడిగి యా దమ్మ కుమారుడు భాస్కర్‌గౌడ్ రాములమ్మ అంత్యక్రియల నిమిత్తం రూ.ఐదువేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రవికుమార్‌గౌడ్, అంజిలయ్య, శ్రీనివాస్, వేణు, వెంకటయ్య, రాంచంద్రయ్య, రాములు, బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.